ప్రజాశక్తి

మంగళవారం 18 నవంబర్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - ఉలవపాడు

స్థానిక శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా సోమవారం విద్యార్థులకు గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మానసిక ఆనందం కోసం వారికి వివిధ పోటీలు నిర్వహించడం జరిగినది. 36 మంది విద్యార్థులు పాల్గొ వివిధ పోటీ నిర్వహించినట్టు గ్రంథం గ్రంథ పాలకుడు కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు అందరికి స్నాక్స్ పంపిణీ చేశారు.

కరేడు రైతులకు పరోక్ష బెదిరింపులు..

ఇటు అధికార పార్టీ కార్యకర్తలు.. అటు ఇండోసోల్ కంపెనీ సిబ్బంది

ప్రజాశక్తి-కందుకూరు

భూసేకరణకు అంగీకరించని కరేడు రైతులకు పరోక్ష బెదిరింపులు ఎదురవుతున్నాయి.ఇటు అధికార తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కొందరు ఇండోసోల్ సిబ్బందితో కలగలిసి బెదిరింపులకు దిగుతున్నారు. ఉలవపాడు మండలంలోని కరేడులో ఇండోసోల్ సోలార్ కంపెనీ పరిశ్రమకు భూసేకరణ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 600 ఎకరాలకు మించి భూమిని అధికారులు సేకరించలేకపోయారు. ఇండో సోల్ పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది వేల నాలుగు వందల ఎకరాల భూమి కేటాయించగా వాటిలో తొలి దశ 4500 ఎకరాల భూసేకరణకు నడుము బిగించిన విషయం తెలిసిందే. భూసేకరణకు కొద్ది మంది రైతులు మినహా ఎవరు అంగీకరించటం లేదు. దీంతో ఇండోసోల్ కంపెనీ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు కొందరితో కలిసి తక్కువ ధరకే బలవంత భూసేకరణ ద్వారా భూములు తీసుకుంటారని రైతులను బెదిరిస్తున్నారు. భూసేకరణకు రైతులను ఒప్పించటానికి ఇండో సోల్ కంపెనీ 50 మంది తాత్కాలిక ఉద్యోగులను నియమించింది. వీరిలో అత్యధికలు ఉలవపాడు కేంద్రంగా పనిచేస్తున్నారు. మరోవైపు ఉలవపాడు, కరేడుకు చెందిన కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు కూడా రైతులను ఒప్పించే పనిలో నిమగ్నమయ్యారు. రైతులను ఒప్పిస్తే ఎకరానికి లక్ష రూపాయల వంతెన కమిషన్ ఇస్తామని ఆశ చూపడంతో అధికార పార్టీకి చెందిన కొందరు ఈ పనిలో పడ్డారు. రైతుల్లో అత్యధికులు ఇప్పటికీ భూసేకరణకు అంగీకరించడం లేదు.దీంతో వారం రోజులుగా బెదిరింపుల ప్రచారం మొదలుపెట్టారు.భూమి ఇవ్వకపోతే ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తుందని రైతులను బెదిరిస్తున్నారు.బలవంత భూసేకరణలో ఎకరాకి 12,50,000 రూపాయల పరిహారం ఇస్తారని చెబుతున్నారు. ముందుగా భూములు ఇస్తే ఎకరాకి 20 లక్షల రూపాయల పరిహారం లభిస్తుంది. బలవంతపు భూసేకరణ లో 12,50,000 రూపాయలు మాత్రమే వస్తుందని కొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇండోసోల్ సిబ్బంది రైతులలో ప్రచారం చేస్తున్నాయి. ప్రత్యేకించి మన్నేరు–చిల్లాకాలవ మధ్య ఉన్న భూముల రైతులపై బెదిరింపులకు దిగుతున్నారు.ఇండోసోల్ కంపెనీ కరేడులో భూసేకరణను నాలుగు జోన్లుగా విభజించింది. మన్నేరు చిల్లా కాలువ భూముల మొదటి జోన్ లో ఉన్నాయి. ఈ మొదటి జోన్ లోనే ఇండోసోల్ వాళ్ల కంపెనీ ప్రధాన పరిశ్రమ ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అందువలన ఈ భూముల రైతులపై పరోక్షంగా బెదిరింపులకు దిగుతున్నారు.

ఉద్యోగాల్లో మొండి చేయి

గుడ్లూరు మండలంలోని చేవూరుకు చెందిన యువకులు ఇండోసోల్ కంపెనీ ఉద్యోగాల పేరట తమను మోసం చేసిందని ఆందోళనకు దిగుతు న్నారు. ముందుగా ఇండోసోల్ కంపెనీ పరిశ్రమ స్థాపనకు గుడ్లూరు మండలం, చేవూరు,రావూరులో భూములను సేకరించింది. అక్కడ కొన్ని యంత్రాలను కూడా ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేవూరు, రావూరు గ్రామాల వద్ద భారత్ పెట్రోలియం కార్పొరేషన్‌కి భూములు కేటాయించింది.ఇండోసోల్ కంపెనీకి కరేడు వద్ద భూములు ఇస్తామని చెప్పింది. చేవూరుకు చెందిన కొందరు యువకులకు ఇండోసోల్ కంపెనీ గత ఆగస్టులో ఉద్యోగ ధ్రువపత్రా లను మంజూరు చేసింది. ఆ యువకులకు నైపుణ్యాభివృద్ధి పేరట నెల రోజులు పాటు శిక్షణిచ్చి ఆ తర్వాత కొందరిని తొలగించింది. మిగిలిన యువకులను కూడా రోజుకు 12 గంటలపాటు పనిచేయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదని ఆరోపణలు కూడా ఉన్నాయి. బాధిత యువకులు కొందరు ఇటీవల కందుకూరు సబ్ కలెక్టర్, కలెక్టర్‌ని కలిసిఈ విషయమై వినతి పత్రాలు ఇచ్చారు.జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.

తమను ఇండోసోల్ కంపెనీ ఉద్యోగాల పేరిట మోసం చేసిందంటూ కలెక్టరేట్ వద్ద నిరసన తెలుసుతున్న దృశ్యం

విద్యుత్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి- ఉలవపాడు

అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మండల పరిధిలో సోమవారం టి హైమావతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏ.వీరయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో 32 బందాలు తనిఖీలు నిర్వహించి 38 మంది అక్రమ వినియోగదారుల వద్ద ఐదు లక్షల 43వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. టి. హైమావతి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డి పిఈ మాట్లాడుతూ మీటర్ ఉండి విద్యుత్ సౌర్యానికి పాల్పడుతున్న 11 మందికి రూ. 40,000 అనుమతి కన్నా అధిక కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న ఒక్కరికి రూ. అను మతించిన లోడు కంటే అదనముగా విద్యుత్ వాడుతున్న 26 మంది కి రూ. 4,98,000 మొత్తం 38 మందికి 5 లక్షల 43 వేలు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు సండే మార్కెట్ వద్ద రోడ్డు పనులకు మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. సండే మార్కెట్ ప్రాంతంలో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తాము ఇచ్చిన హామీ ని గంటల వ్యవధి లోనే నెరవేర్చుకున్నామని మంత్రి అన్నారు. అనంతరం ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు నిర్మాణానికి మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. 44 రోజుల్లో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.డిసెంబర్ 31న రోడ్డును ప్రారంభిస్తామన్నారు.

కార్యాలయంపై దాడి హేయం : వైసిపి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : హిందూపురం వైసిపి కార్యాలయంపై టిడిపి కార్యకర్తలు దాడికి నిరసనగా నెల్లూరులోని స్థానిక విఆర్‌సి సెంటర్లో సోమవారం ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసిపి సిటీ ఇన్‌ఛార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జి ఆనంద్ విజయకుమార్ రెడ్డిలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వీరు నల్ల బ్యాడ్జీలు ధరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట వైసీపీ ఆఫీస్ పై దాడికి సంబంధించిన పోస్టర్లను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని జైలు పాలు చేసి హింసించడమే పనిగా పెట్టుకుని రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ టిడిపి నేతలు దుర్మార్గ పాలన సాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మా పార్టీకి సంబంధించిన నాయకుల ఇళ్లపై, కార్యాలయాలపై దాడులు టిడిపి అక్రమాలకు పరాకాష్ట అని ఆయన దియబెట్టారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆకత్యాలకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వీఆర్సీ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గడిచిన ఒకటిన్నర సంవత్సరంలో ప్రశ్నిస్తున్న వారిపై తెలుగుదేశం పార్టీ దుర్మార్గంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు బనాయించడం జైల్లో పెట్టడం పరిపాటిగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కూటమి ప్రభుత్వం లో సాగుతున్న దుర్మార్గాలన్నటికీ మా పార్టీ అధికారం చేపట్టిన వెంటనే టిడిపి నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న వైసిపి నాయకులు

శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి -నెల్లూరు

బుజబుజ నెల్లూరు శ్మశాన వాటిక కు ప్రహరీ నిర్మించాలని, సిపిఎం 25 డివిజన్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ బుజబుజ నెల్లూరు నందు పంచాయతీగా ఉన్నప్పుడు మూడు ఎకరాల 75 సెంట్లు స్మశాన వాటిక ఏర్పాటు చేయడం జరిగింది . ఈ పంచాయతీ కార్పొరేషన్ లో విలీనం అయిన తర్వాత కోటి రూపాయలతో అభివద్ధి పనులు చేపట్టారన్నారు. శ్మాశాన వాటికను పూర్తిగా అభివద్ధి చేయకుండా వదిలేశారన్నారు. దీంతో ఆక్రమణలకు గురవుతుందన్నారు. ఈ ఏపథ్యంలో అధికారులు స్పందించి ప్రహరీ నిర్మాణం చేపట్టాలన్నారు. సిపిఎం రూరల్ కమిటీ ఎన్ మాలకొండయ్య.శాఖ కార్యదర్శి కే కష్ణమూర్తి. డి వెంకటేశ్వర్లు. కే వి శివాజీ , బి. వెంకటేశ్వర్లు. ఆంజనేయులు. ఈశ్వరయ్య. శ్రీనివాసులు. ఉన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

వీధిలైట్లు పునరుద్ధరణ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మండలంలోని పోలినేనిపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ పనులు చేపట్టారు. గ్రామ ప్రజల సమస్యలపై స్పందించిన సర్పంచ్ ప్రతినిధి అనుమోలు సుబ్బారావు, గ్రామ ఎంపీటీసీ సభ్యులు చింతలపూడి రవీంద్ర, పంచాయతీ సిబ్బంది గ్రామంలో వీధిలైట్లు లేని చోట కొత్త లైట్లు బిగించి రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా వెలుగులు నింపారు. అదే విధంగా గ్రామంలోని పలు వీధులలో సైడు కాలువలలో మురుగు పేరుకుపోయి దుర్గంధం వస్తున్న నేపథ్యంలో సైడు కాలువలోని మురుగును తొలగించి కాలువలలో నీరు నిల్వ లేకుండా శుభ్రం చేశారు. గ్రామస్తులు సర్పంచ్ ప్రతినిధి అనుమోలు సుబ్బారావు, ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, పంచాయతీ, పారిశుద్ధ్య సిబ్బందికి కృతజ్ఞలు తెలిపారు.

పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచ్

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ఉలవపాడు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేయడం దారుణమని వైసిపి నాయకులు పేర్కొన్నారు.మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కరేడు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మండల వైసిపి అధ్యక్షులు నన్నం పోతురాజు, మండల మహిళా అధ్యక్షురాలు పందలపు సుందరమ్మ, పార్టీ కన్వీనర్ డి. సీతారామిరెడ్డి, జిల్లా మున్సిపల్ కమిటీ సభ్యుడు పీత రామకష్ణ, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ కమిటీ సభ్యుడు కరేటి కోటేశ్వరరావు, నల్లపరెడ్డి సుధాకర్ రెడ్డి, బత్తుల సుందర్ రామిరెడ్డి ఉన్నారు.

సిద్ధలయ్య కోనలో భక్తుల రద్దీ

ప్రజాశక్తి -సైదాపురం మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల సమీపంలో సిద్ధలయ్యకోన ఆలయానికి కార్తీక సోమవారం నేపథ్యంలో భక్తులు పోటెత్తారు.వేకువ జాము నుంచే క్యూ లైన్‌లో బారులు తీరారు. కార్తీక దీపాలు వెలిగించారు.పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు

ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణం లోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలు అతిక్రమించిన వ్యాపారస్తుల వద్ద 6.6 లక్షల విలువ గల వివిధ రకాల ఎరువుల అమ్మకాలను నిలిపివేస్తూ నోటీసులు జారీ చేశారు.మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో 120 టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు..ఎరువుల వ్యాపారస్తులు ఎం ఆర్ పి కి మించి ఎరువులు అమ్ముతున్నారని తమ దష్టి కి తెస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కార్తీక మాస పూజలు

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ పాఠశాల లో కార్తీక సోమవారం సందర్భంగా కార్తీక మాస పూజలు ఘనంగా నిర్వహించారు. బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,. విద్యాసంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడారు.విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బి.నరేంద్రబాబు డీన్,ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి -నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలోని సుందరయ్య కాలనీ ప్రాంతంలో నేషనల్ హైవే వద్ద బ్రిడ్జి నిర్మాణం చేయాలని సిపిఎం పార్టీ 23, 24 డివిజన్ శాఖల ఆధ్వర్యంలో నేషనల్ హైవే జిఎం కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుందరయ్య కాలనీ 23, 24 డివిజన్ పరిధిలో దాదాపు 5వేల కుటుంబాలు నివాసం ఉంటున్నారు. ఇక్కడ ఉండే జాతీయ రహదారి దాటుకొని వందలాది మంది ప్రజలు నిత్యం వెళుతుంటారు. అనేకమంది విద్యార్థులు చదువులు నిమిత్తం, హాస్పిటల్స్ కి వెళ్లే దానికి నగరంలోకి రావాల్సిన పరిస్థితి ఉన్నది . అదేవిధంగా పడారుపల్లి రైతులు వ్యవసాయ ఆధారిత పనుల నిమిత్తం నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు. పశువులు కూడా వెళుతుంటాయి. ఇక్కడ ప్రమాదాలు నిత్యం జరుగుతూ ఉన్నాయి. ఇక్కడ అండర్ పాస్ బ్రిడ్జి లేకపోవడం వలన అనేక దఫాలు ప్రమాదాలు జరిగి అనేకమంది చనిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. ప్రజల యొక్క అవసరాలను దష్టిలో పెట్టుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని, అందుకోసం సుందరయ్య కాలనీ జాతీయ రహదారి వద్ద అండర్పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే. పెంచల నరసయ్య, నాయకులు కె. సురేష్, ఒంగోలు సుధీర్, చిన్న రాజా, వీర్ల శ్రీనివాసులు, చైతన్య, ప్రసాద్ ఉన్నారు.

నేషనల్ హైవే అథారిటీ హైవే అధికారులకు వినతిపత్రం అందజేస్తున సిపిఎం నాయకులు

మూర్ఛ వ్యాధి నివారణకు సూచనలు

ప్రజాశక్తి -నెల్లూరు : మెదడు అనేది మానవ శరీరంలో అత్యంత క్లిష్టమైన అవయవం. ఇది మన ప్రతి కదలిక, ఆలోచన భావో ద్వేగానికి మూలమని, ఈ సంక్లిష్ట వ్యవస్థలో ఏర్పడే చిన్నపాటి అసమతౌల్యం జీవితాన్ని ప్రభావితం చేయవచ్చని మెడికవర్ వైద్యశాల డాక్టర్ బాల ఖాసీమ్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడీ సంబంధిత వ్యాధులలో ఒకటి ఎపిలెప్సీ (మూర్ఛ వ్యాధి) అన్నారు. ఈ వ్యాధిపై సమాజంలో నెలకొన్న అపోహలను తొలగించి, సరైన అవగాహన పెంపొందించడం అవసరమన్నారు.. ఎపిలెప్సీ అనేది మెదడు లోని నాడీ కణాలలో (న్యూరాన్స్) ఏర్పడే అసాధారణమైన విద్యుత్ చర్యల వల్ల సంభవించే దీర్ఘకాలిక నాడీ వ్యాధి అన్నారు. సాధారణంగా, మెదడులోని కణాలు నియంత్రిత పద్ధతిలో విద్యుత్ సంకేతాలను పంపుతాయన్నారు మూర్ఛ వచ్చినప్పుడు, ఈ విద్యుత్ చర్యలు అకస్మాత్తుగా అనియంత్రితంగా మారిపోతాయన్నారు. దీని ఫలితంగా వ్యక్తిలో అనేక రకాల లక్షణాలు కనిపిస్తాయన్నాఉ. వీటిని వైద్య భాషలో'మూర్ఛ' లేదా 'ఫిట్స్' అని అంటారని పేర్కొన్నారు. ఆధునిక వైద్యం ద్వారా దీనిని చాలా వరకు సమర్థవంతంగా నియంత్రించవచ్చన్నారు.

డాక్టర్ బాల ఖాసిం

పొగాకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

పొగాకు పంట నియంత్రణ పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 26 వ పొగాకు బోర్డ్ వేలం నిర్వహణ అధికారి వి. శివకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయం గా వాతావరణ పరిస్థితులు బాగలేని కారణంగా పొగాకు పండించే బ్రిజిల్, చైనా, జింబంబే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉన్నదని చెప్పారు. ఈ సంవత్సరం పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చును అని రైతులకు తెలిపారు. పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి అధికారి అశోక్ రాజ్ ,ఐటీసీ కంపెన్ ప్రతినిధి జి.వెంకటేష్ ,జిపిఐ కంపెనీ ప్రతినిధి షేక్. రబ్బానీ రైతులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లా కుష్టు, ఎయిడ్స్ క్షయ నిర్మూలన సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం, చంద్రమౌళి నగర్, పరిసర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని 29వ డివిజన్ కార్పొరేటర్, చంద్రమౌళి నగర్ పి.హెచ్.సి డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ షేక్ సత్తార్ ప్రారంభించి మాట్లాడుతూ కుష్టు వ్యాధిపట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఇది అంటువ్యాధి కాదని, పూర్తిగా నయమయేందుకు మందులు ఉన్నాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఆశా కార్యకర్త, ఏఎన్ఎంలు పాల్గొని ఇంటింటికి తిరిగి ఎవరైనా వ్యాధిగ్రస్తులు ఉన్నారా, ఉంటే వారు ఎలాంటి చికిత్స పొందుతున్నారు, చికిత్స చేయించుకుంటున్నారా లేదా అనే వివరాలను నమోదు చేసుకుని, కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తిస్తారని, ఈ గుర్తింపు ద్వారానే వ్యాధిని నివారించడం సాధ్యమని తెలిపారు.హాస్పిటల్స్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ కే.రమణి, పీ.హెచ్.పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, సభ్యులు షేక్ ఎస్దాని, బి.అపర్ణ, పెట్రీషియా ప్రేమ రాజ్, ఆశాలు ఏ.ఆయేషా, షేక్ ఆసియా, ఏఎన్ఎంలు కే.రాధ, యస్.తిలకమణి ఉన్నారు.

అర్జీదారుల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పి

విచారణ జరిపి న్యాయం చేస్తాం..

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 130 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్ పి అజిత వేజెండ్ల తెలిపారు.సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫిర్యాదుదారులను మాట్లాడించి, వారికి తక్షణమే ఉపశమనం కలిగించే విధంగా తగిన చర్యలు తీసుకున్నారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సి హెచ్.సౌజన్య, రూరల్ డిఎస్ పి శ్రీనివాసరావు , డిసిసి డిఎస్ పి గిరిధర్, ఎస్ బి డి ఎస్ పి శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : భూమి కొలతలు వేసి పొలాలు, స్థలాలు మధ్య వివాదాలు లేకుండా సమస్యలు పరిష్కరించాలని పలువురు రైతులు రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రాలు సోమవారం అందజేశారు ప్రజా విజ్ఞప్తులు సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ కి గుడ్లూరు చేవూరు దప్పడంపాడు తదితర గ్రామాలకు చెందిన రైతులు భూమి కొలతలు వేయాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ప్రజాశక్తి-కందుకూరు కందుకూరు పురపాలకసంఘం కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదులు, డయల్ యువర్ కమిషనరు కార్యక్రమాము ద్వారా 2 ఆర్జీలు వచ్చినట్టు మునిసిపల్ కమీషనరు కె. అనుష తెలిపారు. ఈ కార్యక్రమములో అందరు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయవాది పి కోటయ్య

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కందుకూరు

సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు కందుకూరు మండల న్యాయ సేవా అధికార సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల భవనంలో జరిగింది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాదులు పోకూరి.కోటయ్య, ముప్పవరపు కిషోర్, యస్. కె. జమీర్ పాల్గొని మాట్లాడారు. ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ గౌరవ అధ్యక్షులు రావులకొల్లు వెంకటేశ్వర్లు, ఎంప్లాయిస్ అండ్ పెన్సనర్ల అధ్యక్షులు చిమ్మిరి నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరి ఇంటూరి. మాల్యాద్రి పాల్గొన్నారు.

వీర మహిళకు సత్కారం

ఆశాజ్యోతిని సన్మానిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-జలదంకి : వీర మహిళ తొట్టెంపూడి ఆశాజ్యోతిని జనసేన పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఆశాజ్యోతి స్వగ్రామమైన మండలంలోని కేశవరంలో సోమవారం ఉదయగిరి నియోజకవర్గ నాయకులు పిఠాని కొట్టె వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు తొట్టెంపూడి రఘు ఆమెను ఘనంగా దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను అధికంగా చేర్పించిన జనసేన వాలంటీర్ వీర మహిళ తొట్టెంపూడి ఆశాజ్యోతిని కొనియాడారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఆమెకు బహూకరించారు. కుటుంబ భద్రత జనసేన లక్ష్యమని ఆ పార్టీ ఉదయ నియోజకవర్గ పిఠాని కొట్టె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జనసేనను బలోపేతం చేయడం, జనసేన కార్యకర్తలకు ఆర్థికంగా అండగా నిలబడటం పార్టీ ముఖ్య ఉద్దేశమన్నారు. భారత దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇప్పటివరకు చేయని కార్యక్రమం క్రియాశీలక సభ్యత్వమన్నారు. ప్రతి జనసైనికుడికి వారి కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు ఈ సభ్యత్వం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇందుకోసం జనసేన నేత పవన్ కళ్యాణ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా తలపెట్టారన్నారు. యజ్ఞ యాగాల వల్ల ప్రకృతి సమతుల్యత ఏర్పడుతుందన్నారు. ప్రమాదాలు చెప్పి రావని ప్రమాదం వల్ల ఆ కుటుంబం బజార్న పడుతుందన్నారు. జనసేన సభ్యత్వాలు ఆ కుటుంబానికి అండగా తోడుగా నిలుస్తాయన్నారు. ఈ మండలంలో అత్యధిక సభ్యత్వాలను చేయించిన ఆశాజ్యోతిని జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సత్కరించడం జరిగిందన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మరింతమంది వీర మహిళలు జనసేన సభ్యత్వాల యజ్ఞాన్ని మహా యజ్ఞముగా నిర్వహించి ప్రతి కుటుంబానికి అండగా నిలబడాలని తమ అధినేత ఆకాంక్ష అని వారు పేర్కొన్నారు. ఇలాంటి వీర మహిళా కష్టి తెగువ కారణంగానే జనసేన 100శాతం స్ట్రైక్ రేట్ ను సాధించిందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరంలో మాజీ ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి నాయకులు కోటి సంతకాల సేకరణ చేపట్టారు. నాయకులు ప్రతి ఇంటింటికి వెళ్లి పేద విద్యార్థులకు వైద్య విద్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో వైసిపి ప్రభుత్వ హయాంలో 17వైద్య కళాశాలలను మంజూరు చేసిందన్నారు. ఇప్పుడు వాటిని పిపిపి విధానంలో ప్రయివేటుకు కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. దానిపై రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి కోటి సంతకాల సేకరణ చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఒంటేరు కృష్ణారెడ్డి, ఖాదర్ బాషా, ప్రసాద్ గౌడ్, నూనె ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల గ్రంథాలయాల వారోత్సవాలు

ప్రజాశక్తి-కావలి : సమాజంలో గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయని సామాజిక వేత్త ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. కావలి మండలం మాలిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయోద్యమ పితామహులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నవరం హనుమకుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రామచంద్ర, కృష్ణయ్య, సుచరిత, మల్లికార్జున రావు కలసి గ్రంథాలయోద్యమ పితామహులు గాడిచర్ల హరి సర్వోత్తమరావు, ఎస్.ఆర్. రంగనాథన్ తదితరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-కోవూరు : శాఖా గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ పౌరగ్రంథాలయాల సంచాలకులు ఎ.వి.కృష్ణమోహన్ ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంథాలయ పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. గ్రంథాలయ ఆవరణలో మొక్కను నాటారు. సీనియర్ పాఠకుడు ఆర్.సత్యనారాయణను సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ కె.భారతి, ఎ.శ్రీనివాసులు, బి.శ్రీనివాసులు పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లైబ్రేరియన్ జె. సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పుస్తక ప్రదర్శన, కరెన్సీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఎపి పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ.కృష్ణమోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.కుమారరాజా తిలకించారు. అనంతరం డైరెక్టర్ గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాలను ఇన్‌ఛార్జ్ లైబ్రేరియన్ ఒ.శ్రీనివాసరాజును అడిగి తెలుసుకుని రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి శాశ్వత భవనానికి కృషి చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కెవి శేషారెడ్డిని సన్మానించారు. నాణేల సేకరణకర్త ఎమ్‌డి వాయిజ్ నాణేల గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో తెలుగు భారతి సేవాసమితి అధ్యక్షులు ఎ.సుబ్బారాయుడు, ఎ.వి.రమణయ్య, కొల్ల వెంకటేశ్వర్లు, విశ్రాంత గ్రంథ పాలకులు ఎ.గోవింద్ రెడ్డి, ఒమ్మిన సుబ్రహ్మణ్యం, స్టూడెంట్ మోటివేటర్ వి.నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : క్రిస్టియన్ పేటలో నివాసం ఉంటున్న సత్యనారాయణ - మద్దాలి చంద్రమణి కుటుంబ సభ్యులు, వారి ఇంట్లో గత 12 సంవత్సరాల నుండి ఉన్న కుక్కను ఉన్నట్టుండి కనిపించక పోవడంతో ఆ కుక్కకు ఏమైనా ఆపద వచ్చి ఉండాలని, క్షేమంగా ఇంటికి తిరిగి చేరుకోవాలని శివరామ సుబ్బయ్య గిరిజన కాలనీ, తుఫాన్ నగర్లోని పేదలకు సోమవారం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత సత్యనారాయణ, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ ఇలా గత 12 సంవత్సరాల నుండి ఉన్న కుక్కను ఉన్నట్టుండి కనిపించక పోవడంతో కొన్ని రోజుల పాటు వస్తుందని ఎదురు చూసినా రాకపోవడంతో పెంపుడు కుక్కను క్షేమంగా ఇంటికి రావడం కోసం పేదలకు అన్నదానం చేసిన దాతలు సత్యనారాయణ - మద్దాలి చంద్రమణి దంపతులను, వారి కుటుంబ సభ్యులను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

సచివాలయాల్లో వినతుల అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పేద కుటుంబాలకు చెందిన ఐదేళ్లకు పైబడిన పిల్లలను ఆరోగ్యశ్రీ వర్తింప చేయాలని కోరుతూ వైసిపి ఎస్‌సిసెల్ రూరల్ అధ్యక్షులు తోడేటి అశోక్ సోమవారం మండలంలోని 11 సచివాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తోడేటి అశోక్ మాట్లాడుతూ ఇప్పటికే ఇదే అభ్యర్థనను జిల్లా కలెక్టర్కు, ఎంపిడిఒకు వినతిపత్రాలు సమర్పించామన్నారు. మండలంలోని 11 సచివాలయాల పరిధిలో వినతులు అందజేశామని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ప్రస్తుతం ఐదేళ్లలోపు పిల్లలకు మాత్రమే వర్తిస్తున్న ఆరోగ్యశ్రీ కారణంగా ఆ కుటుంబాలు చాలా వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని, వారి అభ్యర్థన మేరకు ఉన్నతాధికారులు పరిగణనలోకి తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-కావలి : కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహణలో ఉన్న క్యాన్సర్ నివారణ కేంద్రంకు కావలి మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గాడంశెట్టి మధుసూదన రావు సోమవారం ఒక లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఆయన తన కుమారుడు వెంకట సాయి సత్య శ్రీరామ్ జన్మదిన సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ మాట్లాడుతూ కావలిలో రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న క్యాన్సర్ నిర్ధారణ, నివారణ కేంద్రంకు తమ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గాడంశెట్టి మధుసూదన రావు విరాళం అందించడం అభినందనీయమన్నారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం నిర్వాహణకు ప్రముఖప్రవాసభారతీయుడు, కనుమర్లపూడి కోటేశ్వరరావు రూ.25 లక్షల విరాళం ఇవ్వగా, క్యాన్సర్ ఆసుపత్రి నిర్వాహణకు ఇప్పటికే రూ.15 లక్షల విరాళం అందజేశారని, ప్రముఖ వైద్యులు డాక్టర్ మంచికంటి రామసూర్యంతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు రెడ్‌క్రాస్‌కు విరాళాలు అందజేశారన్నారు. సేవా కార్యక్రమాలకు ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందు ఉంటారని, రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చి తగు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. గాడంశెట్టి మధుసూదనరావు దంపతులు రెడ్‌క్రాస్ కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావుకు విరాళం అందజేశారు. వారి కుమారుడు సత్యశ్రీరామ్, చరిత దంపతులను రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా సత్యశ్రీరామ్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ హరినారాయణ రెడ్డి, సభ్యులు రొటేరియన్ ఏ రమేష్ రెడ్డి, ప్రముఖ రొటేరియన్లు నెల్లూరు రవికుమార్, వెంకట సుబ్బయ్య, సురేష్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు, నెల్లూరు రెడ్ క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్ కరికె శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెన్కోను ప్రయివేటీకరణ చేస్తే సహించం..

ఎపి జెన్కో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ హెచ్చరిక

మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

ప్రజాశక్తి-ముత్తుకూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థ దామోదరం సంజీవయ్య ఎపి జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ప్రయివేటీకరణ చేయాలని చూస్తే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఎపి జెన్కో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు సర్వ రమణారావు హెచ్చరించారు. సోమవారం ప్రాజెక్టు గేటు వద్ద అనేక డిమాండ్ల పైన యూనియన్ ఆధ్వర్యంలో కొంతసేపు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఐదు థర్మల్ కేంద్రాలను ప్రయివేటీకరణ చేయాలని ఆలోచిస్తుందన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగస్తులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తదుపరి యూనియన్ ప్రధాన కార్యదర్శి గోడ భాస్కర్ మాట్లాడారు. ప్రాజెక్టు పరిధిలోని ఎపిఎంపి, జెపిపి, ఈసిఎస్ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే మ్యాన్ పవర్‌గా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఆరు నెలల క్రితం జరిగిన చర్చల్లో ఎపి జెన్కో ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు ఈ మేరకు హామీ ఇచ్చి ఉన్నారని హామీని నిలబెట్టుకోవాల్సిన ఆవశ్యకత అధికారులపై ఉందని ప్రధాన కార్యదర్శి సూచించారు. 62 రోజులు ఆందోళన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్టేజ్ -1లో పనిచేస్తున్న కార్మికులను క్యాజువల్ సిఎల్‌గా, అదేవిధంగా స్టేజ్ -2లో పనిచేస్తున్న 100 మంది కార్మికులకు ప్రభుత్వ జిఒ నెంబర్ 129 వర్తింప చేయాలని ప్రాజెక్ట్ అధికారులు చర్య తీసుకోవాలని ఎపి జెన్కో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోడ కోరారు. ఎపిఎంపి, జెపిపి, ఈసిఎస్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు సంవత్సరాలు పని కాలం పూర్తి చేసుకున్నారని వారందరికీ పర్మినెంట్ గేట్ పాసులు ఇవ్వాలని ఆయన ప్రాజెక్ట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని తెలియజేశారు. 20వ తేదీన ఎపి జెన్కో ప్రాజెక్ట్ కమిటీ వస్తుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి తెలిపారు. కమిటీ వచ్చేలోగా పరిష్కారం కాకపోతే నాయకత్వం చర్చిస్తుందన్న విషయాన్ని అధికారులు తెలుసుకోవాలని ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నక్క శాంప్రసాద్, కాంట్రాక్ట్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న రైల్వే కార్మికులు

ప్రజాశక్తి-బిట్రగుంట

ఎఐఆర్ఎఫ్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసనలకు మద్దతుగా సోమవారం సికింద్రాబాద్ లాబీ వద్ద సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో రైల్వే కార్మికులు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ ఛైర్మన్ మద్దిబోయిన శేఖర్ యాదవ్ మాట్లాడుతూ పెరిగిన డిఏ అనుగుణంగా మైలేజ్ అలవెన్స్ పెంచాలని కెఎంఎ మీద ఇన్కమ్ టాక్స్ ఎత్తివేయాలని, పీక్ అవర్స్ 46 గంటలు ఇవ్వాలని, ఫాగ్ సేఫ్టీ డివైస్, డి తౌసెంట్స్ లోకోలో ఏర్పాటు చేయాలని, ఫ్యామిలీ బిల్డింగ్ నిలుపుదల చేయాలని, ఎల్ పి ఎస్, సి ఎల్ ఐ కి పని ప్రమాణాలు ఆపాలని, సిఎల్ఐ లక్ష్మీ వీక్లీ ఆఫ్‌లు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న డిఏలను చెల్లించాలని, పలు డిమాండ్లను రైల్వే ఉన్నతాధికారులను కోరామని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ సిహెచ్ వెంకటేశ్వర్లు, ట్రెజరర్ బిఎస్ బాబు, పివిఆర్ బాబు, ఆర్ వి నరసయ్య, డి.నవీన్, శ్రీహరి, విజయ్, రాజేష్, రైల్వే కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆందోళన

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-జలదంకి : తమకు చెందిన పొలాన్ని ఎదురూరి రామిరెడ్డి అనే వ్యక్తి ఆక్రమంగా ట్రాక్టర్‌తో దున్నుతున్నాడని గోపన్నపాలెం గ్రామానికి చెందిన గండు నారాయణమ్మ ఆమె కుమార్తెలు శ్రావణి, సౌమ్యాలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గండు నారాయణమ్మ మాట్లాడుతూ తన భర్త గండు వెంకారెడ్డి మరణించాడని, ఇదేఅదునుగా తమకున్న పొలాన్ని ఎదురూరి రామిరెడ్డి దురుద్దేశంతో ఆక్రమించుకోవాలని చూస్తే, గతంలో జలదంకి పోలీసులకు, రెవెన్యూ అధికారులకు విషయాన్ని తెలియజేసి కోర్టుకు వెళ్లామన్నారు. కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన కూడా రామిరెడ్డి తమ పొలాన్ని దున్నేందుకు సిద్ధమయ్యాడని తమకు న్యాయం చేయాలని గ్రామస్తులతో కలిసి తహశీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేశామన్నారు.

'పది' విద్యార్థుల ఫీజు చెల్లింపు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఫీజు చెల్లిస్తున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలలో చదివి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఈ ఏడాదికి వారికి అవసరమయ్యే స్కూల్ ఫీజును 11 ప్రభుత్వ హైస్కూల్‌కు అందజేశారని ఎంఇఒ తోట శ్రీనివాసులు టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక స్త్రీశక్తి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారితోపాటు ఎంపిడిఒ బి.శ్రీనివాసులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో పదవ తరగతి చదివే ప్రతి విద్యార్థికి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తన సొంత నిధులతో మండలంలోని 11 పాఠశాలల విద్యార్థులు 331 మందికి గానూ ఫీజు చెల్లింపుకు రూ.55,535 నగదును ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారన్నారు. ఇంత దాతత్వం కలిగి ఫీజులు చెల్లించిన శాసనసభ్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జాఫర్ మొహిద్దీన్, అప్పసముద్రం ప్రధానోపాధ్యాయులు గుర్రం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తున్నారని ఈ ఘనత శాసనసభ్యులకు మాత్రమే దక్కుతుందన్నారు. మెట్టప్రాంత విద్యపై శాసనసభ్యులకు ఒక ప్రత్యేక దృష్టి ఉందని ఒక్క దాసరపల్లి నూతన హైస్కూల్ కోసం విద్యాశాఖ మంత్రితో పోట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అనేక స్కూలు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అప్పసముద్రం గ్రామంలోని విద్యార్థులకు గణేష్ నిమజ్జనం రోజున జరిగిన దుర్ఘటనలో వెంటనే విద్యార్థులను పరామర్శించి తక్షణ ఆర్థికసాయం చేసి మంత్రి నారా లోకేష్‌ను కలిసి జరిగిన సంఘటనను వివరించి ఓ విద్యార్థికి రూ.2లక్షలు అందజేసి వారిని ఆదుకున్నారని ఇలాంటి శాసనసభ్యులకు విద్యార్థులు గ్రామస్తుల తరపున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రియాజ్, ఎస్‌సిసెల్ అధ్యక్షులు నల్లిపోగు రాజా, టిఎన్ఎస్ అధ్యక్షులు బొజ్జ శ్రీనివాసులు, సొసైటీ అధ్యక్షులు గడ్డం వెంకటస్వామి, మట్ల రామయ్య, లక్ష్మయ్య, కల్లూరి వెంకటసుబ్బయ్య, 11 స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కలుజుపై గుంతను వెంటనే పూడ్చాలి

- దొంగ తూముకు ప్రొటెక్షన్ వాల్స్ వెంటనే నిర్మించాలి

ప్రజాశక్తి-నెల్లూరు


కలుజుపై ఏర్పడిన గుంత

ప్రమాదకరంగా మారిన పొట్టేపాలెంలోని నెల్లూరు చెరువు కలుజుకు మధ్యలో పడిన గుంతను వెంటనే పూడ్చించాలని, కలుజు పక్కనగల దొంగ తూముకు ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, మండల కార్యదర్శి పి.జనార్దన్ మాట్లాడుతూ కలుజు మార్గం గుండా ప్రతినిత్యం జిల్లాలోని 5 నియోజకవర్గాల ప్రజలు వందలాది వాహనాలలో వేలాదిమంది ప్రయాణిస్తుంటారని, నరసింహకొండ, జొన్నవాడ కామాక్షితాయి, పుణ్యక్షేత్రాలకు అనేకమంది భక్తులు ప్రయాణిస్తుంటారని అయితే కలుజు నుంచి పెన్నానదిలోకి నీళ్లు ఎక్కువగా ప్రవహిస్తున్నందు వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారిందని, దాంతోపాటు కలుజు మధ్యలో గుంటపడడంతో గుంత కనపడక అనేకమంది వాహనాలలో ప్రయాణించేవారు గుంతలో పడిపోతున్నారని దాంతో గాయాల పాలవుతున్నారన్నారు. గుంత ఉన్నందు వల్ల కలుజుకు ఒకే వైపు వెళ్లాల్సి వస్తుందని రెండోవైపు వెళితే నీటి ప్రవాహం వల్ల కలుజు పాచి పట్టి పోవడంతో నీళ్లలో పడిపోతున్నారని కాబట్టి కలుజు మధ్యలో పడిన గుంతను వెంటనే పూడిపించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. అలాగే దొంగ తూముకు గత ఆరు నెలలుగా ప్రొటెక్షన్ వాల్స్ పడిపోవడం వల్ల వాహనాలలో ప్రయాణించేవారు 10 అడుగుల లోతు గల తూములో పడిపోతున్నారని ఈ మధ్య ద్విచక్ర వాహనంలో ప్రయాణించే ములుమూడి గ్రామానికి చెందిన మన్నేపల్లి సుధాకర్ ఈ తూములో పడిపోయి మరణించినాడని కాబట్టి ప్రమాదాలను అరికట్టేందుకు వెంటనే దొంగతూముకు ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పాదర్తి మస్తానయ్య, శ్రీపతి వెంకయ్య, బద్దిపూడి వెంకటసుబ్బయ్య, శివ, శివాజీ బోధి తదితరులు పాల్గొన్నారు.



వేమిరెడ్డిని కలిసిన వీరేంద్రచౌదరి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఎపి ఎంఎస్ఎంఇ బోర్డు డైరెక్టర్ రావెళ్ళ వీరేంద్ర చౌదరి సోమవారం నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని వారి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా తనకు పదవి రావడంలో అత్యంత కీలకపాత్ర వహించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మండలంలో, నియోజకవర్గంలోని కీలక అంశాలపై చర్చించారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కావలి

కావలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలి అనుమతితో మంగళవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని కావలి ఎంపిడిఒ సిహెచ్ శ్రీదేవి ప్రకటనలో తెలిపారు. కావున అందరూ మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు గ్రామ సర్పంచులు కోఆప్షన్ సభ్యులు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు అందరూ మండలస్థాయి అధికారులు గ్రామ సర్పంచులు అందరూ వీలు చేసుకుని ఈ సర్వసభ్య సమావేశానికి తప్పకహాజరు కావాల్సిందిగా కోరారు.

అంబేద్కర్ విగ్రహానికి అవమానం

- రాష్ట్ర ప్రభుత్వంపై దళిత సంఘర్షణ సమితి విమర్శ

ప్రజాశక్తి-కావలి

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఆంధ్రరాష్ట్రంలోని విజయవాడలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి తెలిపారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఆర్‌డిఒ ఎం.సన్నీవంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.500కోట్లతో స్వరాజ్ మైదానంలో అంబేద్కర్ భారీ విగ్రహాన్ని నిర్మిస్తే ప్రస్తుత ప్రభుత్వం అందులో పనిచేస్తున్న 19మందిని సాంస్కృతిక శాఖ ద్వారా కాంట్రాక్ట్ పద్ధతిలో పారిశుధ్యాన్ని నిర్మూలించడానికి నియమిస్తే, 19మందిని తొలగించి, అంబేద్కర్ విగ్రహాన్ని గాలికి వదిలి వేశారని తెలిపారు. ఏ దేశ నాయకుడైనా దేశ స్వాతంత్ర్య ఉద్యమ నాయకులను విగ్రహాలను పరిరక్షించాలని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి నిర్మించారు.. మేము పట్టించుకోము.. అనే విధానం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. అలాగైతే జగన్ మోహన్‌రెడ్డి పథకాలను 75శాతం అమలు చేస్తున్నారని తెలిపారు. సచివాలయ వ్యవస్థ నుండి పాఠశాలలు 3, 4, 5వ తరగతులు తరలించడం లాంటి పథకాలను అమలు చేయడం మంచిదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. దళిత, గిరిజన, బడుగు వర్గాలందరూ అంబేద్కర్ పుణ్యాన ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కాబట్టి గతంలోని 19మందిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, ఎంఆర్‌పిఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, నరసింహరావు, మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, జిల్లా బహుజన సేన నాయకులు మస్తానయ్య, జెడ్డా వాసు, విద్యార్థి సంఘం నాయకులు జగదీష్, ఇంకా అనేకమంది పాల్గొన్నారు.

సరుకులు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని పొన్నూరు గ్రామంలో మొంథా తుపాన్ ప్రభావంతో నష్టపోయిన గిరిజనుల కుటుంబాలకు గ్రామీణ రూరల్ అభివృద్ధి సంస్థ అధినేత షేక్.బషీర్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొన్నుబోయిన చెంచుకిషోర్ విచ్చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ రూరల్ అభివృద్ధి సంస్థ అధినేత షేక్.బషీర్ కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో గిరిజన కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టి గత పది సంవత్సరాల నుంచి నిర్విరామంగా తుపాను ప్రభావ బాధితులకు నిత్యవసర వస్తువులు, తార్పాల్ పట్టలు పంపిణీ చేస్తూ గిరిజనులకు అండగా ఉండడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి సదరు సమస్త మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. గ్రామీణ రూరల్ అభివృద్ధి సంస్థ చేస్తున్న సేవలను కిషోర్‌బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ రూరల్ అభివృద్ధి సంస్థ సంస్థ ఆర్గనైజర్లు రావుల అరుణ, నేజూరు కోటేశ్వరీ, నీటి సంఘాల అధ్యక్షులు బాల బొమ్మ వెంకట శేషయ్య, తిరకాల శ్రీనివాసులు, చిట్టిబోయిన శోభన్ బాబు, ముంగర విజయ్‌కుమార్, బాలబొమ్మ పాండు, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో బస్సు సౌకర్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

బస్సును ప్రారంభోత్సవంలో గ్రామస్తుల హర్షం

రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి చొరవతో అనంతసాగరం మండలం కచిరిదేవరాయపల్లి, వెంగం నాయుడుపల్లి గ్రామాలకు నూతన బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. సోమవారం బస్సు వద్ద గ్రామస్తులు, అధికారులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గ్రామాలకు బస్సు మూడుసార్లు రాకపోకలు సాగిస్తుందని అధికారులు తెలిపారు. తమ సమస్యను పరిష్కరించిన మంత్రి ఆనంకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సిహెచ్ రాజకుమార్, డ్రైవర్ అజ్గర్, టిడిపి సీనియర్ నాయకులు రైతు సంఘం ఉపాధ్యక్షులు పసుపులేటి ఈశ్వరయ్య, పోతుల రామచంద్రయ్య, బొల్లినేని వెంకటనరసయ్య, కరివేటి సుబ్బయ్య, విశ్వనాథం సుబ్బయ్యస్వామి, సోమిశెట్టి మస్తాన్, పూల మురళి, కరివేటి రాజా, ఆళ్ల మాల్యాద్రి, అనుగోలు శంకరయ్య, ఆనందరావు, మల్లిశెట్టి అనంతరావు, కృష్ణ, కరివేటి వెంకటరావు, కరివేటి మల్లికార్జున, పల్లిశెట్టి ప్రసాద్, కరివేటి చంద్రమోహన, జువ్వి రమేష్, తేజ, దీపు సుధీర్, సాయి, గురుప్రసాద్, షేక్ మాబాష, రంతుల్లా, పోతుల శ్రీనివాసులు, షేక్ చాంద్ బాషా, గౌవస్, షేక్ రసూల్ పాల్గొన్నారు.

ఇంటర్ కాలేజీయెట్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతీ డిగ్రీ కళాశాలలో సోమవారం ఉదయం 12 గంటలకు డాక్టర్ డి.ఆర్. స్పోర్ట్స్ కాంప్లెక్స్, జవహర్ భారతీ గ్రౌండ్స్‌లో విక్రమసింహపురి విశ్వవిద్యాలయం ఇంటర్ కాలేజీయెట్ మెన్స్ గేమ్స్ ప్రారంభ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాస రావు, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత విచ్చేయగా, జవహర్ భారతీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొంటూ వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని క్రీడాల్లోస్థాయి ప్రతిభ చూపించిన విద్యార్థులకు ఎన్నోమంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఇటువంటి అవకాశాలు ప్రతి విద్యార్థి పొందాలని ఆయన అభిలషించారు. యూనివర్శిటీ నుంచి ఎటువంటి సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్. కె.సునీత, కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ఛైర్మన్ వెంకట్రాయులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యం నాయుడు, అబ్జర్వర్ రవీంద్రబాబు, అన్ని కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్, క్రీడాకారులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు

వసతి గృహంలో తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పిల్లలతో కలిసి భోజనం చేస్తున్న కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి

ఆత్మకూరు పట్టణంలోని 20వ వార్డు పరిధిలో ఉన్న సోషల్ వెల్ఫేర్ ఎస్‌సి హాస్టల్‌ను స్థానిక వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి సందర్శించారు. ఇక్కడ విద్యార్థులకు అందుతున్న భోజన వసతి ఇతర వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మొత్తం 85 మంది విద్యార్థులు ఈ హాస్టల్లో ఉండి విద్యాబోధన చేస్తున్నారు. సోమవారం హాస్టల్‌ను స్థానిక వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి పరిశీలించి విద్యార్థులకు అందుతున్న భోజన వసతి ఇతర వసతుల గురించి విద్యార్థులతో అడిగి తెలుసుకొని విద్యార్థులకు స్వీట్లు పంచారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలలో మరియు హాస్టల్‌లలో ఉండే విద్యార్థులకు సరైన వసతులు అందించాలని తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశించిన విధంగా తమ నేత రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో తన పరిధిలో ఉండే వివిధ హాస్టలను పాఠశాలలను పరిశీలించి ఇక్కడ విద్యార్థులకు ఉండే సమస్యలను తెలుసుకొని తమ మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు నేడు ఇక్కడ పరిశీలించినట్టు వారు తెలిపారు. ఇక్కడ విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసి హాస్టల్ ను పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ హాస్టల్లో అన్ని వసతులు బాగానే ఉన్నాయని భోజనం కూడా రుచికరంగా ఉందని కౌన్సిలర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించేందుకు ప్రతినెలా హాస్టల్‌ను పరిశీలిస్తానని సూరా భాస్కర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులతో విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉజ్వల భవిష్యత్తును పొందాలని సూచించారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (వార్డెన్) స్పందన, టిడిపి 20వ వార్డు అధ్యక్షులు గురునాథం. శ్రీనయ్య, నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను పరిశీలించి తమ సమస్యలను తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డికి హాస్టల్ విద్యార్థులు, వార్డెన్ స్పందన ధన్యవాదాలు తెలియజేశారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు ఎస్ఐ ముత్యాలరావుకు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా మార్కెట్ ప్రాంతం, బస్టాండ్ చౌరస్తా, రైల్వే రోడ్డులో వాహనాల రద్దీ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్టు తెలియజేశారు. వెంటనే చర్యలు తీసుకుని ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేయాలని ఎస్ఐను కోరారు.

కోవూరు గ్రామీణ రోడ్ల నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-కోవూరు

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ధ్వంసమైన గ్రామీణ రోడ్లను నిర్మాణం వెంటనే చేపట్టాలని కోవూరు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య మాట్లాడుతూ గత కొంతకాలంగా గ్రామీణస్థాయి రోడ్లు నిర్మాణం నోచుకోక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అనేక ప్రమాదాలు రోజు జరుగుతున్నాయని గ్రామాల్లో వ్యవసాయ పని దినాలు తగ్గినందున ఉపాధి కోసం గ్రామీణ ప్రాంతాల నుండి నిత్యం భవనిర్మాణ పనుల కోసం నెల్లూరు సిటీకి వెళ్తున్నారని ప్రతి ఇంట్లో సొంత వెహికల్ ఏర్పాటు చేసుకోవడం వల్ల తగినంత రోడ్డు వెడల్పు లేనందున ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గతంలో నుండి ప్రతిపాదనలు ప్రభుత్వ పరిధిలో ఉన్న నిధులు సమీకరించి కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు అందులో భాగంగా 1. సాలుచింతల నుండి కోవూరు, 2.కోవూరు నుండి గుమ్మళ్లదిబ్బ ముంబాయి హైవేకు, 3.పాటూరు నుండి ఎల్లాయపాలెం గ్రామాల రహదారులని వెంటనే పూర్తి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో జి.బుజ్జియ్య, ఆఫ్రోజ్, హరి, బాబు, సురేష్, యస్థాని, చాంద్‌బాషా, శ్రీనివాసులు, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE SEVENTH ADDITIONAL DISTRICT JUDGE, GUDUR
O.S.No. 6 of 2020

Pellakuru Sagar alias **SARAN SAGAR** - Plaintiff

Vs

(1) GRIDDALURU Anil Kumar Reddy
(2) DEVIREDDY SUBHASHINI alias **KATAMREDDY SUBHASHINI** (died on 10-07-2024)
(3) DEVIREDDY DHEERAJ REDDY
(4) KOMMETA DIVYA - Defendants

Notice

To
(3) DEVIREDDY DHEERAJ REDDY, S/o Late **Bhaskar Reddy,** C/o Penaka Sudhakar Reddy, PANCHEDU village & post-524 306.
(4) KOMMETA DIVYA, W/o **Uma Maheswara Reddy,** C/o Penaka Sudhakar Reddy, PANCHEDU Village & Post-524 306.

Whereas the Plaintiff in the above suit in O.S.No.6 of 2020 on the file of this Honorable Court, had impleaded both of you as Defendant Nos.3 & 4, you are hereby called upon to appear before the Honorable Court on **11-12-2025** either in person or through counsel by **10-30 a.m** on the said day and answer the claim, failing which the matter will be decided exparte.

P. RAGHU RAMI REDDY
Advocate for the Plaintiff

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఎం.వి.ఓ.పి.నెం.1315/2024

బిట్వీన్:
షేక్ షకీరా వగైరాలు ...పిటీషనర్లు
మరియు
షేక్ ఫజల్ అహ్మద్ వగైరాలు ...రెస్పాండెంట్లు

టు,
R-1: షేక్ ఫజల్ అహ్మద్ , తండ్రి.రసూల్, నివాస: ఖాజనగర్, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా (టాటా ఏస్ గూడ్స్ ఆటో ఓనర్,నెం.AP26Y1095)
R-3: పోలా ప్రసాద్, తండ్రి.దావీదు, నివాసం.గుమ్మలదిబ్బ, కొవూరు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా (టాటా ఏస్ గూడ్స్ ఆటోడ్రైవర్, నెం.AP26Y1095)

పై నెంబరు O.P.ని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 1& 3వ రెస్పాండెంట్స్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియ జేయమని శ్రీ కోర్టు వారు ది:02-12-2025 కి వాయిదా వేసినారు.కావున ఆరోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:02-12-2025

కె. శివ ప్రసాద్,
పిటీషనర్ల తరపు అడ్వకేట్,
గుంటూరు,
సెల్: 9848119447

గిరిజనులకు సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-అల్లూరు: మండల పరిధిలోని పడమర గోగులపల్లి పంచాయతీ చింతచెట్ల గిరిజన కాలనీలో ఎఆర్‌డి స్వచ్ఛంద సేవాసంస్థ ఆద్వర్యంలో మొంథా తుపాన్ కారణంగా ఇబ్బంది పడుతున్న దాదాపు 42 గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంచాయతీ సర్పంచ్ ఆట తిరు మల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జొన్నవాడ సుబ్బ య్య శ్రీధర్, కాలాస్త్రి వెంకటేశ్వర్లు, ఆట శ్రీనివాసులు, టిడిపి నాయకులు, ఎఆర్‌డి సంస్థ సిబ్బంది ఏడుకొండలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో సభ్యత్వం పొందండి..

ప్రజాశక్తి-అనంతసాగరం: ఒకసారి సభ్యుడిగా చేరితే జీవితాంతం విలువైన పుస్తకాలను ఇండ్లకు తీసుకుని వెళ్లి చదివే అవకాశం ఉందని లైబ్రేరియన్ నారాయణరావు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన విద్యార్థులను ఉద్దేశించి సభ్యత్వ ప్రాముఖ్యతను ఆయన వివరించారు. పిల్లలకు రూ.50 పెద్దలకు రూ.100 సభ్యత్వ రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకుంటే జీవితాంతం వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు రామిరెడ్డి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

రైతులకు యూరియా పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు సచివాలయం 1, రైతు సేవా కేంద్రంలో 18 టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉందని, కావా ల్సిన రైతులు రైతుల పొలం పాస్‌బుక్ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని మండల వ్యవసాయ అధికారిని పి.శ్రీవాణి తెలిపారు. చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు మాట్లా డుతూ మండలంలోని రైతులకు ఎకరానికి మూడు బస్తాలు చొప్పున ప్రతిఒక్క రైతుకూ యూరియాను అందిం చాలని, కావలి శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశించారని మండలంలోని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గండిపనేని నాగరాజు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతి

ప్రజాశక్తి-సంగం: సచివాలయం-1, 3 పరిధిలోకి మార్చడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సంగం ఎంపిడిఒ షాలెట్‌కు ఎంపిపి కంటాబత్తిన పద్మావతమ్మ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, ప్రజలు వినతిపత్రం అందజేశారు. కొత్త ప్రదేశానికి వెళ్లాలంటే సుమారు ఒకటిన్నర నుంచి రెండు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని, ఇది పనుల కోసం, అర్జీల కోసం వెళ్లే ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని వారు తెలిపారు. మండల కార్యాలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న సచివాలయం-3కి తలుపులు, కిటికీలు పూర్తి చేసేందుకు రూ.5లక్షలు నిధులు మంజూరు చేయాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి విన్నవించారు. దానివల్ల సచివాలయం-3 ఆఫీసు శాశ్వతంగా ఇక్కడే ఉండే అవకాశం ఉంటుం దన్నారు. సచివాలయం-3 ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకుండా వారి పరిధిలోనే సేవలు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పెరుమాళ్ల రవీంద్ర బాబు, శివ, మహేష్, తిరుపాలు, జహంగీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు ఉచిత న్యాయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

బలహీన వర్గాలకు ఉచిత న్యాయం అందిస్తామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు, నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని మండపం పంచాయతీ చంద్రశేఖరపురం ఎస్టీ కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులోఆమె మాట్లాడుతూ భారతదేశంలో వ్యక్తులు మధ్య వచ్చే త గాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కా లం

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి

పట్టటమే గాక అధిక శ్రమ, ఖర్చులతో కూడుకుంద న్నారు. సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరని, అయితే 39 (అ) రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం ఒక చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికతో ప్రజలకు ము ఖ్యంగా ఆర్థికంగా సామాజికంగానూ వెనుకబడిన వర్గాలకు, నిరక్షరాస్యులకు, అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయసహాయం అందజేయాలని సంకల్పించిందని తెలిపారు. ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవాధికార సంస్థల చట్టాన్ని రూపొందించిం దని చెప్పారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా అధికార సంస్థల ద్వారా సమాజంలోని వెనుకబడిన వర్గాలకు, మహిళలకు ప్రతిష్టమైన ఉచిత సే వలు అందజేయాలని సంకల్పించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉచిత న్యాయం కోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవచ్చుని సూచించారు. కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ రమణయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీ, ఏటీఎం వెలుగు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి కొండాపురం

మండలంలోని గొడవలు పంచాయితీ ప్రభుత్వ భవనాలు అయినా సచివాలయం రైతు భరోసా కేంద్రం హెల్త్ సెంటర్లను ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి గ్రామాల నుండి వచ్చిన వారి నుండ పరిష్కారం కానీ సమస్యలను వాటికి సంబంధించిన అర్జీలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 60 అర్జీలు వచ్చాయని వాటిని సంబంధిత

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

అధికారులకు పంపించి రెండు వారాల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మండల కన్వీనర్ చంద్రబాబుకు సూచించారు. ఆర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు కోట్ల రూపాయలతో మండలంలో సిసి రోడ్లు వేశామన్నారు. మిగిలిన రోడ్లను కూడా గుర్తించి దశల వారికి పూర్తి చేస్తామన్నారు. గ్రామాలలో తాగునీరు, అంతర్గత రోడ్లు తోపాటు మండలంలో ప్రధానంగా రెవెన్యూ సమ స్యలు అధికంగా ఉన్నాయని గుర్తించామని, త్వరలో వీటన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు, టిడిపి నాయకులు గంటా లక్ష్మీనరసింహులు, దామా మహేశ్వర రావు, బొట్లగుంట హరిబాబు, యరవా కృష్ణయ్య, రమేష్, తలపనేని లక్ష్మీనరసిం హులు, గుడవలూర గరమేనాపెంట సొసైటీ అధ్యక్షులు కుంకుమోహన్రావు, అల్లిక మధు, గుడవలు పంచాయతీ సర్పంచ్ మాచర్ల దాసరి అశోక్, రాంబాబు, మణికుమార్ పాల్గొన్నారు.

సబ్సిడీతో యూరియా ఇవ్వాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రైతులకు యూరియా, విత్తనాలు సబ్సిడీపై రైతు భరో సా కేంద్రాల్లో ఇవ్వాలని కోరుతూ సిపిఎం మండల కార్య దర్శి ఈపూరు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సిపిఎం ఆధ్వర్యాన తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య, కార్మిక సం ఘం, రైతు సంఘం మండల కార్యదర్శులు ప చ్చా మధు, చింతా రామ సుబ్బయ్య తదితరులు మా ట్లాడారు.

నినాదాలు చేస్తున్న దృశ్యం

మండలంలో రైతులు సాగుకు సిద్ధమయ్యారని, ప్రస్తుతం వ్యవసాయ పనులు కూడా ప్రారంభించా రని తెలిపారు. రైతులకు యూరియా, విత్తనాలు అవసరమున్న నేపథ్యంలో వాటిని ప్ర భుత్వం సబ్సిడీ ద్వారా రైతు భరోసా కేంద్రాల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్డుల ద్వారా యూరియా ఇచ్చే పద్ధతిలో కౌలు రైతులకు యూరియా దొరకడం లేదన్నారు. కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డు లు ఇవ్వాలన్నారు. ఈ కారుకు వరి పంట ఎక్కువ గా సాగుచేస్తారని దాంతో ప్రతి రైతుకూ యూరియా సరి పడినంత అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశా రు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బండిశౌరి, మారుబోయిన రాజా, ఇనమా ల కొండయ్య, తన్నీరు ప్రభావతమ్మ, సంగారు వెంకటేశ్వ ర్లు, జనార్ధన ఆనంద్, రైతులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని ప్రతిఒక్క రైతుకు ప్రభుత్వం యూరియాను అందిస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బోగోలు మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతులకు నీటి విడుదల, యూరియాపై వైసిపి నాయకులు చేసిన ప్రకటనకు సోమవారం మండల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ బోగోలు మండల రైతులకు 360 మెట్రిక్ టన్నుల యూరియా, 146 మెట్రిక్ టన్నులు జీలగ, జనుము ను మండల రైతు కేంద్రాల ద్వారా పార్టీలకు అతీతంగా ప్రతిఒక్క రైతుకు, ఎకరాకి మూడు బస్తాలు చొప్పున విడతల వారీగా ఇస్తున్నామని తెలిపారు. ఐఎబి సమావేశంలో 15వ తేదీన నీటి విడుదల చేయవలసి ఉండగా దాన్ని

మాట్లాడుతున్నమండల కన్వీనర్ మాలేపాటి

18న కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ ద్వారా కావలి కాలువకు నీటిని విడుదల చేస్తామని తెలిపారు. నీటి విడుదల విషయాన్ని నీటి అధికారులు తెలిపిన వైసిపి నాయకులు నీటి విడుదల, యూరియాపై తప్పుడు ప్రచారం చేయడం సరికదని హితవు పలికారు. ముంగమూరు టిడిపి రైతు సీనియర్ నాయకులు ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ఒక్క వైసిపి నాయకుడు ముంగుమూరు20, అల్లిమడుగు 60, కోవూరుపల్లి పంచాయతీలో 40బస్తాలు యూరియా తీసుకున్నాడని, గత వైసిపి ప్రభుత్వంలో మంగమూరులో యూరియా లారీ వస్తే వారి పార్టీ రైతులకు మాత్రమే ఇచ్చారని, టిడిపి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా మా శాసనసభ్యుడు ఆదేశాల మేరకు ప్రతిఒక్క రైతుకు యూరియా అందించాలని తెలిపారు. నాగులవరం వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతు సాకార కేంద్రాల్లో రైతుకార్డు ఉన్న ప్రతి రైతుకు యూరియా బస్తాలను అందిస్తామని, చెరువులు నీటి కుండల ఉన్నప్పటికీ నీటి విడుదల విషయంలో అనవసరంగా వైసిపి నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని, రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎల్.సుధీర్ బాబు, ఎఎంసి డైరెక్టర్ గణేశం రమేష్ రెడ్డి, పుట్ట సుబ్బారావు, వార్డ్ సభ్యులు చిలక జయరామయ్య, మహిళా నాయకురాలు కంచర్ల మాధవి, రైతు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల విందుగా హోమం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : కార్తీక మాసం నాల్గవ సోమవారాన్ని పురస్కరించుకొని మహా రుద్రా హోమం భక్తుల నడుమ కన్నుల విందుగా జరిగింది. స్థానిక మండల ంలోని జొన్నవాడ గ్రామంలో పినాకిని నది తీరాన కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామిసమేత కామాక్షితాయి అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో సోమవారం ఆలయ పండితులు హోమ గుండాన్ని ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోత్తంగా వివిధ రకాల పూజా ద్రవ్యాలతో మహా రుద్ర హోమాన్ని ప్రారంభిం చారు. అనంతరం ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరిం చుకొని నాలుగు సోమవారాలు వివిధ రకాల కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహిం చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులు రెడ్డి, పాలకమండలి సభ్యులు నక్కల శివకృష్ణ, తిరువాయి పాటి నందకుమార్, జొన్నలగడ్డ వరలక్ష్మి, కీలుగుప్ప శ్రీనివాసులు, ముంగర సుధాకర్, సురాయపాలెం ప్రత్యూష, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిపై అరా

-ప్రజాశక్తి వార్తకు స్పందన..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు పంచాయతీ మ హాలక్ష్మీపురం గ్రామంలో గత నెల రోజుల నుంచి తాగు నీటి ఎద్దడి నెల కొంది. తాగునీటి సమస్య గురించి "మ హాలక్ష్మీపురంలో తాగునీటికి కటకట" అనే శీర్షికతో ఈ నెల 17వ తేదీన "ప్రజాశక్తి" దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన స్థానిక టీడీపీ నాయకులు కావల్ రెడ్డి శ్యాం సుందర్ రెడ్డి సోమవారం ఆరా దీశారు. ఈ మేరకు అయన పంచాయతీ కార్యదర్శి గుంటి వెంకటేశ్వర్లును తాగునీటి సమస్య గురించి అడిగి తెలుసు కున్నారు. మహాలక్ష్మీపురం ప్రజలు ముక్కంటమ్మ గిరిజన కాలనీ నుంచి తాగునీరు (మినరల్ వాటర్) తెచ్చుకొంటు న్నారు. గ్రామంలో తాగునీటి సమస్య లేదని కా ర్యదర్శి బుకాయిస్తుండడం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణ పనులు మరింత వేగవంతం

ప్రజాశక్తి-కోవూరు: కోవూ రులోని తాలూకా కార్యాలయ ప్రాం గణంలోనిర్మిస్తున్న సచివాలయ నిర్మాణ పనులను సోమవారం ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేకుండా పనులు సాగాలని సూచనలిచ్చారు. ఆయన వెంట సచివాలయ ఉ ద్యోగులున్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆధార్లో తప్పుఒప్పులు ఉన్నా బయోమెట్రిక్ అప్డేషన్ కోసం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశామని, దీనిని విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉ పయోగించుకోవాలని ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 17,18,19 తేదీల్లో పచ్చి పాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రం ఉంటుందన్నారు. అవకాశాన్ని 5 నుంచి 15 సంవత్సరాల పైబడిన విద్యార్థులు ఆధార్ బయోమెట్రిక్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జిల్లా వ్యాప్తంగానున్న సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులను కల్పించాలని, జాయింట్ కలెక్టర్ ఎం.వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో, న్యాయవాది, సామాజికవేత్త ఇర్ల వెంకటరమణయ్య సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట రమణయ్య మాట్లాడుతూ బీసీ హాస్టల్స్, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలలోని, విద్యార్థులకు సౌకర్యాలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుభ్రతలో లోపాలు ఉన్నాయన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థి తులకు అనుగుణంగా విద్యార్థులకు అందుబాటులో మెడికల్ సిబ్బందిని ఉంచాలని కోరారు. పత్రికల్లో వచ్చిన వార్త కథనాలు ఆయన దృష్టికి తీసుకు